
AB KI BAAR KISAN SARKAR
आब की बार किसान सरकार
తెలంగాణ ప్రగతి ప్రధాత.. ప్రజా ఆకాంక్ష విజేత..!
అబ్ కి బార్ కిసాన్ సర్కార్
Hearty Welcome
పేదవాడి కంటి వెలుగు..
తెలంగాణ ఇంటి వెలుగు..
అంధకార రాజకీయాలతో మసకబారుతున్న
భారతానికి పున్నమి చంద్రుని వెలుగు..
తిరోగమనంలో సాగుతున్న దేశ పాలనను సమూలంగా మార్చే ప్రత్యామ్నాయ ప్రగతి నమూన..
దేశానికే ప్రత్యామ్నాయ మోడల్ అందించిన మార్గదర్శి..
అబ్ కి బార్ కిసాన్ సర్కార్ ఏర్పాటు చేసి.. భారతావనిని ప్రపంచానికి అన్నపూర్ణగా మార్చే తెలంగాణ పెద్ద కొడుకు
భరతమాత ముద్దు బిడ్డ, మాన్యులు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
స్వాగతం.. సుస్వాగతం..
వద్దిరాజు రవిచంద్ర
పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
నేడు తెలంగాణ ఆచరిస్తుంది... రేపు దేశం అనుసరిస్తుంది




# ఖమ్మం సభ ద్వారా అయినా పోడు భూమి రైతులకు స్పష్టత ఇవ్వాలి

**-తెలంగాణ రైతు సంఘం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ ఖమ్మంలో నిర్వహించే భారీ సభ ద్వారా అయినా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాల విషయమై సభ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఒక స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం (సీపీయం అనుబంధం) రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామంలో ఆ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి పోడు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంతో



మంది రైతులు పోడు భూముల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారని, పట్టాలు ఇవ్వడమే కాకుండా రైతుబంధును కూడా అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2016 నుండి పెండింగ్‌లో ఉన్న తునికాకు కార్మికుల బోనస్‌ను ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు సోయం వీర్రాజు, నూపా రామారావు, సురేందర్, కణితి చంటి, కణితి నాగేశ్వరరావు, పూసం లక్ష్మి, సున్నం రాధ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే టిఆర్ఎస్ సభను జయప్రదం చేయండి

**-టిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానె రామకృష్ణ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ తొలి సభకు భారీగా ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సభలో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రజా వ్యతిరేక విదానాలు రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారితో కేరళ, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రితో పాటు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రితో వామపక్ష జాతీయ నాయకత్వం హాజరవుతున్నారని అన్నారు. ఖమ్మం సభ వేదికగా దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఎజెండాను తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలియజేశారు. దేశంలోని చిన్నచిన్న ప్రాంతీయ పార్టీలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కలిసి పనిచేయటానికి సిద్ధమవుతున్నారని అన్నారు. కావున ఖమ్మంలో జరిగే సభను లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేసి కేసిఆర్‌కు మద్దతు తెలపాలని మానె రామకృష్ణ పిలుపునిచ్చారు.

## ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయండి

**-బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పూజారి సూరి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఖమ్మంలో బుధవారం జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల మాజీ అధ్యక్షుడు పూజారి సూర్యచంద్రరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ భారతదేశ ప్రజలకు ఈ సభ ద్వారా సందేశాన్ని ఇవ్వనున్నారని, భారతదేశ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బిజేపీని తరిమికొట్టాలంటే భారత రాష్ట్ర సమితితోనే సాధ్యమని ఆయన అన్నారు. దేశంలో బిజేపీ, కాంగ్రెస్‌యేతర ప్రభుత్వం ఏర్పాటు అవ్వడం ఎంతో ముఖ్యమని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కంకణం కట్టారని, బిఆర్ఎస్ పార్టీ దేశంలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## I ఆఫ్ 7 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం డివిజన్‌లో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నడికుడి గ్రామంలో అపకా శ్రీను అధ్యక్షతన ఆ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. 1/70 చట్టం ఏర్పడి 50 సంవత్సరాలు గడుస్తున్నా ఆదివాసీలకు అన్యాయమే జరుగుతుందని, చట్ట సవరణ పేరుతో ఆదివాసీలకు తీరని అన్యాయం చేసే విధంగా ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1/70ను పటిష్టంగా అమలు చేసి ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కుర్సం మహేష్, పూనెం అజిత్, పూనెం కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అనార్హులకు దళితబంధు

**-జెట్టి వెంకటరాజు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్రంలో అనార్హులకు దళితబంధు పథకాన్ని అందిస్తూ అర్హులైన నిజమైన దళితులకు అన్యాయం జరుగుతుందని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు విమర్శించారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఆ సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నంతవరకు అన్యాయమే రాజ్యం ఏలుతుందని ఆయన విమర్శించారు. రాఊష ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ఎక్కువ శాతం బీసీసీలుగా క్రిష్టియన్‌లకే అందుతున్నాయని, నిజమైన దళితులకు అందడం లేదని, ఈ విషయమై రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కళ్ళు తెరవాలని, ఇప్పటి వరకు ఇచ్చిన దళిత బంధు పథకం అనార్హులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా నిజమైన దళితులకు దళిత బంధు పథకం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు.

## దౌర్జన్యం చేసిన లక్ష్మీనగరం వాసిపై కేసులు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన చెప్పుల వ్యాపారి ఎం.డీ.పాషాపై దుమ్ముగూడెం పోలీసులు రెండు కేసులను నమోదు చేశారు. లక్ష్మీనగరం గ్రామంలో జిలేబీ, సమోస వ్యాపారం చేసుకుంటున్న రాజస్థాన్‌కు చెందిన బి.ముఖేష్ ఇచ్చిన ఫిర్యాదులో నిందితుడు పాషా షాపు వద్దకు వచ్చి దుర్భాష లాడుతూ సమోస వ్యాపారి యొక్క అద్దాన్ని పగలగొట్టి జిలేబీ, సమోసాలను చిందరవందరగా పడేసి నిన్ను చంపుతానని బెదిరించి, ఇక్కడ వ్యాపారం ఎలా నిర్వహిస్తావో .. నీ అంతు చూస్తానని బెదిరించాడని సదరు రాజస్థాన్‌కు చెందిన వ్యాపారి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదే నిందితుడు పాషా లక్ష్మీనగరం గ్రామంలో స్వీట్స్ షాపు నిర్వహిస్తున్న కర్రీ శివకుమార్ అనే స్వీట్స్ షాపు యజమానిపై దుర్భాషలాడగా అతడు కూడా దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పై ఇద్దరి ఫిర్యాదుల మేరకు లక్ష్మీనగరానికి చెందిన ఎం.డీ.పాషాపై దుమ్ముగూడెం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## ఎలైస్ గేమ్ కంపెనీపై ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

యూట్యూబ్ ఛానల్ సబ్‌క్రైబ్ చేస్తే డబ్బులు వస్తాయని ఆశ చూసి నమ్మపలికిన ఒక కంపెనీపై డబ్బులు పోగొట్టుకున్న ఒక మహిళ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో చేసిన వివరాలు ఇలా ఉన్నాయి .. మండలపరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన దల్లి స్పందన అనే మహిళ ఎలైస్ గేమ్ కంపెనీ ఇన్‌స్టాగ్రాంలో ఛానల్ సబ్‌స్ర్కైబ్ చేస్తే 8 వీడియోలు చూసినందుకు డబ్బులు వస్తాయని ఆశచూపడంతో ఆ వీడియోలను చూసి వారికి వారు విధంగా మూడు దఫాలుగా రూ.30,500లను కంపెనీకు పంపించగా మోసపోయానని గుర్తించిన ఆమె దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గ్రామంలో తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కే.రామకృష్ణమూర్తి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సెమిఫైనల్స్‌కు చేరిన యసూఫ్ కప్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్న 15 మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లో మంగళవారం రెండవ క్యార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్పైడర్ ఎలేవేన్ భద్రాచలం జట్టుపై మనీ ఎలేవేన్ జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మూడవ క్యార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో బబ్బు ఎలేవేన్ బూర్గంపహాడ్ జట్టుపై శ్రీరామ్ ఎలేవేన్ పాల్వంచ జట్టు విజయం సాధించింది. సాయంత్రం జరిగిన నాలుగో క్యార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో బిల్లు ఎలేవేన్ కొత్తగూడెం జట్టుపై జెమినీ ఎలేవేన్ అశ్వాపురం జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుకున్న క్రీడాకారులకు ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు అవార్డులను అందజేశారు. బుధవారం సెమీ ఫైనల్ మ్యాచులు పండు స్ట్రైకర్స్ కొత్తగూడెం, మనీ ఎలెవెన్ బూర్గంపహాడ్ జట్ట మధ్య మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. అలాగే జెమినీ ఎలేవేన్ అశ్వాపురం, శ్రీరామ్ ఎలేవేన్ పాల్వంచ జట్ల మధ్య రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సోహెల్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని సైకిల్‌యాత్ర

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభ సక్సెస్ అవటం కోసం తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రకాష్, కుటిక అనే అతను సైకిల్ మీద ఖమ్మం వరకు సైకిల్ యాత్ర చేస్తున్నారు. అందులో భాగంగా సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌రావు, బూర్గంపహాడ్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాస్, పినపాక నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసుబు, మణి, భూక్య కిషోర్, మోహన్‌రావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 18, జనవరి 2023 | 16 పేజీలు




## అంతా రెడీ

ప్రారంభానికి ముస్తాబైన నూతన కలెక్టరేట్ భవనం
కంటి వెలుగు పరిశీలించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



16లో...



# నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

- మంత్రి హరీశ్‌రావు పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి
- గులాబీమయమైన ఖమ్మం
- నేడు 12:30 గంటలకు ఖమ్మం చేరుకోనున్న నేతలు
- కంటివెలుగు ప్రారంభం అనంతరం బహిరంగ సభలో పాల్గొనున్న సీఎంలు
- 5వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం వేదికగ బీఆర్ఎస్ ఆవిర్భావ సభను నిర్వహించుకోబోతోంది. బుధవారం జరుగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా నగరమంతా గులాబీమయంగా మారింది. సభ విజయవంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపార్టీ నేతలు జన సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఖమ్మంకు చుట్టు ప్రక్కల ఉన్న నియోజక వర్గాలకు జన సమీకరణపై నేతలకు ఇప్పటికే టార్గెట్లు ఇచ్చిన నేతలు ఈ సభకు 4 లక్షల మంది వరకు హాజరవుతారని భావిస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు.



4 లో...



## భద్రాద్రి రామయ్య సేవలో మంత్రి మల్లారెడ్డి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారా మచంద్ర స్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంనకు మల్లారెడ్డి విచ్చేయగానే దేవస్థాన అధికారులు, అర్చకులు,



4లో...

## టీబీ నిర్మూలననే ధ్యేయంగా పనిచేస్తున్న ఐఆర్‌సీఎస్

-జిల్లా కలెక్టర్‌కు, జాయింట్‌కలెక్టర్‌కు సేవా అవార్డులు అందించిన



16లో...



# నేడే బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

(మొదటి పేజీ తరువాయి..)

వంద ఎకరాలలో ఇప్పటికే బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగినప్పటికి ముందు చూపుతో మంగళవారం ఆగమేఘాల మీద మరో 20 ఎకరాలను సభకు సిద్ధంగా ఉంచారు. సభా స్థలికి దగ్గరగా 480 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాల, నియోజకవర్గాల వారీగా స్థలం కేటాయిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటు పార్కింగ్ స్థలాల్లోనూ, అటు బహిరంగ సభ ప్రాంగణంలోనూ అందుబాటులో ఉండే విధంగా వెయ్యి మంది వాలంటీర్లకు ప్రత్యేకమైన డ్రెస్‌కోడ్‌తో పాటు శిక్షణ కూడా ఇచ్చారు. సభకు వచ్చిన వారందరికీ తాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు. అయితే ఆవిర్భావ సభకు బీఆర్ఎస్ ఖమ్మంనే ఎంచుకోవడం వెనుక భారీ వ్యూహామే ఉన్నట్లు కనబడుతుంది. తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఎదురులేని రాజకీయ శక్తిగా ఎదిగినప్పటికీ ఖమ్మంలో మాత్రం ఆది నుండే ఆ పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోయింది. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం నాలుగు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకునప్పటికీ టీఆర్ఎస్ ఆస్థాయిలో కూడా తన బలాన్ని నిరూపించుకోలేకపోయింది. గత శాసనసభ ఎన్నికల్లో కేవలం ఖమ్మం నియోజకవర్గంతోనే ఆపార్టీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వివిధ పార్టీల నుండి వచ్చిన వలసలు తప్ప స్వతహాగా టీఆర్ఎస్‌కు ఎక్కడ బలం లేకపోవడంతో మిగిలిన పార్టీలు ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు పాలేరు నుండి పోటీ చేయబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10 అసెంబ్లీ సీట్లున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇప్పుడు బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ఖమ్మంలో సభ నిర్వహించడం ద్వారా ఖమ్మం కూడా మాదేనన్న స్పష్టమైన సంకేతాలిచ్చేలా ఇక్కడ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఖమ్మం ఆంధ్రప్రదేశ్‌కు పక్కనే ఉండటం, ఈ సభకు ఏపీ నుండి కూడా జనాన్ని తరలిస్తుండటం వంటి కారణాలతో పాటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడో రేపో బీజేపీలో చేరబోతుండటం వెరసి బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మంను వేదికగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. అదలా ఉండగా యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం అనంతరం 12.30 గంటలకు రెండు హెలికాప్టర్లలో తెలంగాణ, డిల్లీ, పంజాబ్ సిఎంలతో



పాటు అఖిలేష్ యాదవ్‌లు ఖమ్మం రానున్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రులు ప్రారంభించనున్నారు. భోజనాల అనంతరం వెనుకనే ఉన్న బహిరంగ సభకు నేతలు చేరుకుంటారు. 2.30గంటలకు ప్రారంభం కానున్న ఈ సభ 4.30 గంటలకు ముగియనుంది. తొలుత ఆహ్వానిత నేతలంతా ప్రసంగించిన అనంతరం చివరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు. కాగా నేటి బీఆర్ఎస్ బహిరంగ సభకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 4198 మంది పోలీసు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అడిషనల్ డిజీ విజయ్‌కుమార్, ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీస్‌కమిషనర్ ఏవీ. రంగనాథ్, డీఐజీ కె.రమేష్ నాయుడు, డీఐజీ ఎల్ఎస్ చౌహన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుయస్‌వారియర్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వీనిత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రతో పాటు 10 మంది అడిషనల్ ఎస్పీలు, 39 మంది ఏసీపీలు, 139 మంది సీఐలు, 409 మంది ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, 530 మంది ఏఎస్ఐలు, హెడ్‌లు, 1772 మంది కానిస్టేబుల్‌లు, 169 మంది మహిళా కానిస్టేబుళ్లు, 1005 మంది హోంగార్డులు, 120 మంది స్పెషల్‌పార్టీలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.



# భద్రాద్రి రామయ్య సేవలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశ్యస్యాన్ని వివరించారు. అదేవిధంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయాలైన ఆంజనేయస్వామి ఆలయం, భద్రమహర్షి ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ శాలువాతో సత్కరించి భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన

## డిపిఓ వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.అప్పయ్య

**ములుగు, జనవరి 17, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను ములుగు జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్యలు మంగళవారం ములుగు మండలంలోని ములుగు, దేవనగర్ తదితర గ్రామాలలో సెంటర్లను పరిశీలించారు. గ్రామపంచాయతీలలో కంటి వెలుగు ఏర్పాట్లకు సర్పంచ్‌లు సహకరించాలని, వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించాలని వారు ఆదేశించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## సమీక్షలో కలెక్టర్, ఎంఎల్ఏ సూచన

**భూపాలపల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించుటకు అంకిత భావంతో పనిచేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశించారు. పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం మాతా శిశు సంరక్షణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని విధాఉలుగా వైద్య సదూపాయాలు అందాలనే కారణంతో మౌలిక సదూపాయాల కల్పన, సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకున్నప్పటికి ఆశించిన మేరకు వైద్య సదూపాయం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రిలో 30 మంది వైద్యులు, ఆరుగురు గైనకాలజిస్టులు, మొత్తం 36 మంది ఉన్నా గత నెలలో ప్రసవాలు తక్కువ కావటం విచారకరమని అన్నారు. కనీసం ప్రతి నెల 200 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవలని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో గల సదూపాయాలు భోజనం, టిఫిన్, నీరు, కరెంట్ వంటి సదూపాయాలతో పాటు ఉద్యోగులు, పారా మెడికల్ సిబ్బంది, వైద్య అధికారులు తదితర అంశాలపై చర్చించారు. డాక్టర్‌లు అందుబాటులో ఉండాలని, సుఖ ప్రసవాలు 100 జరపాలని, ఇటివల ఇద్దరు శిశువులు చనిపోవటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఉద్యోగులు, సిబ్బంది చిత్తశుద్దితో పనిచేయాలని, అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. ఈనెల 26 నుండి అన్ని రకాల సర్జరీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వైద్య సిబ్బందికి బయో మెట్రిక్ విధానంను అమలు చేయటం జరుగుతుందని, అటెండెన్స్ పరిశీలన అనంతరం వేతనాల చెల్లింపు జరుగుతుందని అన్నారు. జిల్లాలో విపత్కర సమయంలో ప్రవేట్ అంబులెన్స్‌ను వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న అంబులెన్స్‌ను మాత్రమే పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వద్ద ఉదయం 9 గంటలకు సకాలంలో వైద్యులు రావాలని, ఇటివల 108 వాహనంలో ప్రసవాలు జరిగే వరకు జాప్యం చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దనసరి శ్రీరాం, హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ సంజీవయ్య, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కోమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

# ఇకనుండి నూతన కలెక్టరేట్‌లో కార్యకలాపాలు



## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:**

నూతనంగా జిల్లా కేంద్రంలోని నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన కార్యాలయాలలో కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ప్రారంభించిన ఐడిఓసి కార్యాలయాన్ని సందర్శించి వసతులను పరిశీలించి ఇంటర్నెట్ కనెక్షన్ వెంటనే తీసుకోవాలని సిబ్బంది అవసరాలకనుగుణంగా గదులను ఏర్పాటు చేసుకోవాలని, వీడియో కాన్ఫరెన్సు నిర్వహించేందుకు సిద్దం చేయాలని కలెక్టర్ కె. శశాంక సూచించారు. శాఖల వారిగా గదులను ఏర్పాటుచేయడంతో పాటు ఆయా శాఖల పేర్లతో బోర్డులను ఏర్పాటుచేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అధికారులు సుబ్బారావు, సన్యాసయ్య, తనేశ్వర్, సూర్యనారాయణ, వెంకట రమణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు ఏర్పాట్లను పరిశీలించిన డిఆర్‌డివో

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 17:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు ఏర్పాట్లను మంగళవారం డిఆర్‌డివో ఎ.శ్రీనివాస్ కుమార్, సిఎల్‌వో ఉమాశ్రీ, వంగర, ముల్కనూర్ యుపిహెచ్‌సి పరిదిలోని సెంటర్లను పరిశీలించారు. కంటి వెలుగు నిర్వాహనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.భాస్కర్, ముల్కనూర్ పిహెచ్‌సి డా.శ్రీనివాస్, వంగర పిహెచ్‌సి డా.శ్రీనాథ్, వంగర పంచాయితి కార్యదర్శి గుడికందుల మధు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం సభ విజయవంతం చేయండి: లింగాల, ఆరూరి

## - ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్- నియోజకవర్గంలో నాయకుల విస్తృత పర్యటన





**మధిర, జనవరి 17, ప్రభాతవార్త :**

బుధవారం ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కృషి చేస్తున్నారు. నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం అనంతరం మధిర నియోజవకర్గ పరిధిలోని వందనం సమీపంలో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభకు గాను నియోజకవర్గం నుండి సుమారు 50వేల మందిని తరలించేందుకు అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాము. బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో పాటు ఢిల్లీ పంజాబ్ కేరళ ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, భగవంత్‌సింగ్ జాతీయ కార్యదర్శి డి రాజా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలతో పాటు ప్రముఖులు పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో రాజకీయ ప్రభంజనాన్ని సృష్టించే భవిష్యదృష్టితో టీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఈ సభ విజయవంతం ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలలో పార్టీ విస్తరింపు భవిష్యత్తు కార్యాచరణను చేపట్టే దిశగా అధినేత ప్రణాళికలు సిద్ధం చేసుకున్న నేపథ్యంలో ఈ ఆవిర్భావ సభకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను సంతరించుకొనున్నదని చెప్పవచ్చు. జిల్లాలో నామమాత్రపు ప్రాధన్యతను శాసన సభ ఎన్నికల్లో పొందిన బీఆర్ఎస్ పార్టీ ఆ తర్వాత జరిగని రాజకీయ పునరీకికరణ చర్యలు ఇతర అంశాల నేపథ్యంలో తిరిగి 8నియోజవకర్గాల్లో గులాబి శాసన సభ్యులను కలిగి ఉంది. కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీల ప్రాధాన్యతతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా బలంగా ఉండడం గుర్తించాల్సి న అంశం కాగా ప్రసుత్తం జతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు తెలంగణ వాదాన్ని వదిలి బీఆర్ఎస్‌గా మార్పు చెందిన అనంతరం రాష్ట్రంలో వామపక్ష పార్టీలైన సీపీఐ సీపీఎంతో ముఖ్యమంత్రి కేసీఆర్ స్నేహపూర్వకమైన రాజకీయ మార్గాన్ని అనుసరిస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభకు కూడా వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వాన్ని ఆహ్వానిం చడంతో పాటు జిల్లా లో ఆ పార్టీల శ్రేణులను కూడా ఈ బహిరంగ సభకు తరలిం చేందుకు టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతిని ధులు, వామపక్ష నాయకులతో గ్రామాల్లో పర్యటనలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామ స్థాయి కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలను బహిరంగ సభకు తరలించేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తన శక్తి యుక్తులను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ కూడా పలు ముఖ్య గ్రామాలలో తిరుగుతూ సామాజిక వర్గాల వారీగా సభకు సమయాత్తం చేస్తున్నారు. మండలాలలోని ప్రతి నాయకుడు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు సభ్యులు వారి వారి పరిధిలో అధిష్టాన నిర్ణయం మేరకు సభను విజయవంతం చేసేందుకు చర్యలలో తలమునకలయ్యారు. ఇది ఇలా ఉండగా నాలుగున్నర ఏళ్ళుగా టీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేకుండా కొనసాగుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల బీఆర్ఎస్ అధిష్టానానికి పరోక్ష విమర్శలతో తిరుగుబాటు బావుట ఎగురవేస్తానన్న సంకేతాలను ఇచ్చిన సంగతి విధితమే. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభావం మధిర నియోజకవర్గంపై ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ప్రత్యేకంగా నియోజకవర్గంపై దృష్టి సారించిన జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకించి ట్రబుల్ షూటర్‌గా గుర్తింపు ఉన్న రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రవు, పొంగులేటి ప్రభావం లేకుండా జన సమీకరణకు మార్గ నిర్దేశకాలు ఇవ్వడం గమనార్హం. బహిరంగ సభకు కేంద్రంగా ఉన్న మధిర నియోజకవర్గం పైనే జన సమీకరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా అంతే క్రమంలో పొంగులేటి ప్రభావం ఉండే వైరా, పాలేరు, సత్తుపల్లి, ఖమ్మం నియోజకవర్గాలపై కూడా మంత్రులు పువ్వాడ అజయ్, తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు ప్రత్యేకించి బహిరంగ సభ విజయవంతంకు కృషి చేస్తున్నారు. మధిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్థానిక నాయకుల వ్యక్తిగత వాహనాలు ఒక బస్సు, లారీ 10కి పైగా ఆటోలు,ట్రాక్టర్లను ప్రజలను తరలించేందుకు ఏర్పాటు చేయగా, తదనుగుణంగా వాహనాలను జనాలతో నింపేందుకు స్థానిక నాయకులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.

# నిజాన్ని నిర్భయంగా రాసేదే వార్త

## - క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**మహబూబాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**

గత కొన్ని సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు అక్రమాలపై ఎప్పటికప్పుడు తన కలంతో నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజా ప్రతినిధులను, అధికారులను మేల్కొలిపేదే వార్త దినపత్రిక అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వార్త దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచడం, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో మిగతా పత్రికల కన్నా ముందు వరుసలో వార్త దినపత్రిక ఉంటుందని ఇకముందు కూడా ప్రజా సమస్యలతో పాటు అవినీతి అక్రమాలను వెలికితీసి వాటి నిర్మూలన కోసం తన వంతు



ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్త డివిజన్ స్టాఫర్ ఆకుల రమేష్, రూరల్ జర్నలిస్టు ధర్మారపు శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసి నర్సింగ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## లచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటు

**మహబూబాబాద్ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త:**

ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన జటంగి లచ్చయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలోని లచ్చయ్య నివాసంలో ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం ఆశయ సాధన కోసం ఎర్రజెండా ఎల్లప్పుడూ పేదల పక్షాన అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి రాజన్న, దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, బానోత్ వెంకన్న, అల్వాల ఆనంద్, మహేందర్, చేకూరి గణేష్, వెంకన్న పాల్గొన్నారు.




## పేద విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేత

**మధిర,జనవరి 17, ప్రభాతవార్త :**



మల్లారం గ్రామానికి చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థిని గొల్లమందల స్వర్ణకి రూ. 40వేలు విలువచేసే ట్యాప్ టాప్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మందడపు రాణి మంగళవారం అందజేశారు. సదరు విద్యార్థిని సూర్యపేట జిల్లా కోదాడలో ఇంజనీరింగ్ 3వ సంవత్సరం విద్యనభ్యసింస్తుంది. మల్లవరం గ్రామంలో ఉన్న సీపీఐ మాజీ రాష్ట్ర నాయకులు మండడపు నాగేశ్వరరావు సార్మక స్థూపం వద్ద ల్యాప్‌టాప్‌ను మందడపు రాణి విద్యార్థినికి అందజేశారు. రాణి మాట్లాడుతూ.... విద్యార్థినీలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా చదువుల్లో మహిళలు ప్రతిభ కనబరచి తల్లిదండ్రులకు, కుటుంబానికి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే త్వరలో ఎంఎన్ఆర్ (మందడపు నాగేశ్వరరావు) ట్రస్ట్ పేరుతో ప్రారంభిస్తున్నట్లు రాణి తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వార పేద విద్యార్థులకు భవిష్యత్తులో సహాయం అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## వైరాలో కళ్యాణ మండపంలో అగ్ని ప్రమాదం



**వైరా, జనవరి17,ప్రభాతవార్త:**

వైరాలోని పోలీస్‌స్టేషన్ వదనద గల కామిశెట్టి కళ్యాణ మండపంలో మంగళవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కళ్యాణ మండపం నుండి ఒక్కసారిగా దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి తెలపడంతో హుటాహుటిన మండపం వద్దకు వచ్చి మంటలు ఆర్పివేశారు. మండపంలోని సీలింగ్‌కు ఏరానపటు చేసిన క్లాత్ మొత్తం కాలిపోవడంతో మండపంలోని కుర్చీలు, ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. గుర్తుతెలియని దుండగులు కావాలనే సామాగ్రికి నిప్పు పెట్టినట్లు స్థానికులు తెలిపారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

**టేకులపల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల మూడు తండాలో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మూడు తండాకు చెందిన మూడు నవీన్ (20) సోమవారం తన స్నేహితులతో కలసి మేడారం సమ్మక్క గద్దెల దగ్గరకు వెళ్లి మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఇల్లు చెరుకొని ఇంట్లో తలుపు పెట్టుకొని చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తన సోదరుడు వెంటిలేటర్ నుండి చూడగా ఉరివేసుకున్నట్లు గుర్తించి తన కుటుంబ





సభ్యులకు తెలుపగా ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూడగా చికిత్స నిమిత్తం తీసుకెళ్లుటకు ఇంటి నుండి బయటకు తీసుకురాగా మృతి చెందినట్లు రోదిస్తూ కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది. మృతునికి తల్లిదండ్రులతో పాటు ముగ్గురు సోదరులు కలరు.




## ప్రభుత్వ ఖాజీగా షబ్బీర్ హుస్సేన్

*చంద్రుగొండ, జనవరి 17 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి రెండు మండలాల ఖాజీగా మహ్మద్ షబ్బీర్‌హుస్సేన్‌ను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ మైనార్టీస్ నదీం అహ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు ఖాజీగా నియామకపు పత్రాన్ని షబ్బీర్ హుస్సేన్‌కు అందించారు. చంద్రుగొండలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ సాబీర్‌హుస్సేన్, ఎండీ అష్రఫ్ హుస్సేన్, నాగుల్‌మీరా, ఇబ్రహీం సాబ్, కమల్‌షాబ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీకళావతి మృతికి మద్దెల సంతాపం

*చుంచుపల్లి, జనవరి 17 - ప్రభాతవార్త:*

భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి రాంచందర్ సోదరి ఇల్లా లక్ష్మీ కళావతి అకాల మృతికి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నివాళులర్పించారు. మండలంలోని రుద్రంపూర్ ఏరియా ధన్‌బాద్‌లో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తాండూర్ ధన్‌రాజ్, లాజరస్, ఎడ్ల ఏలియా, మధుబాబు, శ్రీధర్, అంజయ్య, పరమేష్, సుబ్బారావు, ఆదినారాయణ, శ్రీణివాస్, నరేందర్‌లు ఉన్నారు.

## 73వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

*కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:*



సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీన జరిగే 73వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పారట్లపై జీఎం పర్సనల్ బసవయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ, వివిధ స్కూల్ పిల్లలచే మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత సెక్యూరిటీ, సివిల్, ఎలక్ట్రికల్, మెడికల్, ట్రాన్స్‌పోర్ట్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏజీఎం పర్సనల్ నికోలస్, డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, డీజీఎం సివిల్ రాజశేఖర్, రాజీవ్‌కుమార్, రామశేషయ్య, బేతిరాజు, సుశీల్‌కుమార్, గట్టుస్వామి, జాకీర్ హుస్సేన్, వరప్రసాదరావు, ఎంసీ పాస్‌నెట్‌లు పాల్గొన్నారు.

## జిల్లా కార్యనిర్వహణ అద్యక్షుడిగా ఆబీద్

*సుజాతనగర్, జనవరి 17 - ప్రభాతవార్త:*

జిల్లా యువజన కాంగ్రెస్ కార్యనిర్వహణ అద్యక్షుడిగా షేక్ ఆబీద్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అద్యక్షుడు శివసేనరెడ్డి నియామక పత్రాన్ని అందించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు యువజన కాంగ్రెస్ అద్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానివ్వనని, జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# మాలమహానాడు కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:*




మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాలమహానాడు కార్యాలయాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. చైర్‌పర్సన్ సీతాలక్ష్మీతో కలిసి రిబ్బన్ కట్ చేశారు. మాలలు అందరూ ఐక్యంగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మాల సామాజిక వర్గానికి తను అండగా ఉంటానని, రాజీకయంగా తోడ్పాటు అంది స్తానని, రామవరంలో మాల సంఘం భవనం నిర్మించుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్ష/డు పూల రవీందర్, మహిళా అధ్యక్షురాలు బడికెల పుష్పలత, కుంచె లావణ్య, గంధం కల్పన, పగిడిపల్లి శ్రీకాంత్, దాసరి అశోక్, కార్యదర్శులు మన్నె శ్రావణ్, రాజేందర్, జట్టి మోహన్, నగేష్, గురుమూర్తి, దాసు, వాకపల్లి హరినాథ్, రంగారావు, సోమరాజు, టీఎన్ మూరితన, సురేష్, పుల్లయ్య పాల్గొన్నారు.

## కొత్త ట్రైన్ ప్రారంభం పట్ల హర్షం

*కొత్తగూడెం టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:*

కొల్హాపూర్ ట్రైన్‌కు బదులుగా రైల్వే డిపార్ట్‌మెంట్ వారు బెళగావి టూ మణుగూరు ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ చైర్మన్, దిశ కమిటీ మెంబర్ కొదమసింహం పాండురంగాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. 17వ తేదీన రైలు బయల్దేరి వయా సికింద్రాబాద్ - భద్రాచలం రోడ్ మీదుగా మణుగూరు చేరుతుందని అధికారికంగా ప్రకటించారని, కానీ మరలా సాంకేతిక కారణాల వల్ల సదరు రైలును ఆపినట్లు ప్రకటించారు. కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ ద్వారా అధికారులతో సంప్రదించగా వారు చెప్పిన వివరాలిలా ఉన్నాయన్నారు. బెల్గావ్ నుంచి మణుగూరు రావడానికి 22 బోగీలు అవసరం అవుతుందని, కానీ బెల్గావ్ నుంచి 12 భోగీలుతో సికింద్రాబాద్ వరకు పంపుతున్నారని, వెస్ట్‌జోన్ వారు బెల్గావ్ నుంచి 22 భోగీలతో పంపినప్పుడు మణుగూరు మటుకు పంపేందుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, అందుకని బెస్ట్‌జోన్ రైల్వే అధికారులకు 22 భోగీలతో బెల్గాం టూ మణుగూరుకు పంపాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన సీపీఐ నేతలు

*కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:*



ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి అన్ని జిల్లా శాఖలను ఒక చోటికి తెచ్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా నేతృత్వంలో సీపీఐ నేతల బృందం మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువకప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, వై.శ్రీనివాసరెడ్డి, పూర్ణచందర్‌రావు, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ చారీ, మాచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

*పాల్వంచ, జనవరి 17 - ప్రభాతవార్త:*

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గనైజేషన్ ద్వారా జరిగిన అనేక సేవా కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాకు ఉత్తమ సేవా అవార్డు వచ్చిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసి సేవా అవార్డును అందించారు. జిల్లా అధ్యక్షుడు కాంతారావు, రాజిరెడ్డి, సూర్య నారాయణ, ఆరుద్ర సత్యనారాయణ, కామేశ్వరరావులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ సభకు భారీగా తరలాలి

*కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:*



ఖమ్మంలో బుధవారం జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షుడు బి.వెంకట్రావ్ అన్నారు. మంగళవారం రాత్రి బస్టాండ్ సెంటర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మంలో జరిగే ఈ బహిరంగ సభకు సీఎం కేసీఆర్‌తో పాటు ఇతర రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నారని, ఈ సభను విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ నాయకులు జేబీ మోహన్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, శంకర్, వలస కుమార్, జే.శ్రీనివాస్, రామ లక్ష్మణ్‌రెడ్డి, నాగరాజు, హీరాలాల్, సూరి, రాజేశ్వరరావు, కొత్త శ్రీనివాస్, సుధాకర్, కిరణ్, మహేష్, సునేష్, కరాటే శ్రీనివాస్, రమణ; శ్రీనివాస్, నరేష్, కుర్షిద్, ముత్తయ్య, రాజేష్, శ్రీనివాస్, విష్ణుమూర్తిలు పాల్గొన్నారు.

## మానసిక, శారీక ఆరోగ్యానికి క్రీడలు అవసరం

### ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొక్కిరాల రాకేష్‌రావు

*పరకాల, జనవరి 17, ప్రభాతవార్త*

మానసిక, శారీరక ఆరోగ్యానికి ఆటలు ఎంతో అవసరమని కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొక్కిరాల రాకేష్ చెప్పారు. కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు చెప్పారు. కొద్దిసేపు వారితో కలిసి రాకేష్‌రావు క్రికెట్ ఆడారు. విజేతలుగా డాల్ఫిన్‌స టీం(హన్మకొండ) యాభైవేలు మొదటి బహుమతి, ట్రోఫి రన్నర్స్ తేజ 11(కామారెడ్డిపల్లి) టీం 25వేల బహుమతి పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూవతకు చేయూతనందించడానికి తాను ఎప్పుడు ముందు ఉంటానని, పరకాల కేంద్రంగా ఇంకా ఎన్నో క్రీడా పోటీలు రాభోయే రోజుల్లో నిర్వహిస్తామని, యువత భవిష్యత్తు మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగిలి వీరేష్‌రావు, పుల్లూరి తిరుపతిరావు, మహేష్, అజయ్, రాకేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# సీఐటీయూ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

<ins>కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారీ మాట్లాడుతూ... జిల్లాలోని ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కారం కావానలి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సీఐటీయూ ఆవిర్భవించిందని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యత కోసం దేశ సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కుల, మతం, ప్రాంతీయ అసమానతలకు వ్యతిరేకంగా దేశ సమైక్యత కోసం సీఐటీయూ



పోరాటం చేస్తుందని అన్నారు. హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ సంఘటిత, అసంఘటిత రంగాలు , స్కీం వర్కర్లలో బలమైన శక్తిగా ఉందని అన్నారు. సత్య, డి.వీరరన్న, అంకిరెడ్డి నరసింహారెడ్డి, భూక్యా రమేష్, రాములు, తేజావత్ వెంకన్న, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్2 అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ

<ins>కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ వారు గ్రూప్ 2 రాస్తున్న అభ్యర్థులకు మూడు నెలల పాటు అందిస్తున్న ఉచిత శిక్షణ పొందడానికి ఈ నెల 20వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. బీసీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ఈ ఉచిత శిక్షణకు ఎస్సీ,ఎస్టీ, బీసీతో పాటు ముస్లీంలు కూడా అర్హులని పేర్కొన్నారు.

## ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

<ins>కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>



ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మహారాష్ట్రలోని కోలాపూర్‌లో జరగనున్న ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు వినయ్‌కుమార్, కే.నవీన్, జంపన్నలు పాల్గొననున్నారు. వీరు గత నెల 17వ తేదీన వరంగల్‌లో జరిగిన యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చి ఆలిండియా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 18వ తేదీన వీరు బయల్దేరి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అసోసియేషన్ చైర్మన్ కాపు కృష్ణ, అధ్యక్షుడు దామోదర్, ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, కాశీహుస్సేన్‌లు అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎడవల్లి

<ins>కొత్తగూడెం టౌన్, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కోటేష్ నాయక్‌పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దీంతో ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆస్పత్రికి వెళ్లి కోటేష్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, వెలేటి వెంకటేశ్వర్లు, చంద్రగిరి సత్యనారాయణ, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్‌లు ఉన్నారు.



## బీసీ కులగణన చేపట్టాలి

### - బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

<ins>కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>



బీసీ కులగణన చేపట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళశారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. కలెక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రంలో బీసీ వర్గాల జనాభా 50 శాతానికి పైగా ఉంటే విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 27 శాతం మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. వెంటనే బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, కోలా మల్లికా, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, కేతిని కుమారి, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, గుడివాడ రాజేందర్‌లు పాల్గొన్నారు.

## సాయికిరణ్ వైద్యానికి రూ.21,500 అందజేత

<ins>పాల్వంచ, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>



జిల్లాలోని జూలూరుపాడు మండలం గుండెపుడి గ్రామానికి చెందిన సాయికిరణ్ బ్రెయిన్ ఆపరేషన్ కోసం ఆర్యవైశ్య మహాసభ పట్టణ అద్యక్ష/డు, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాస్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.21,500 నగదును తన మిత్రుల సహకారంతో అందించారు. అత్యవసర పరిస్థితులు, వైద్యం, విద్య, పెళ్లి వీటికి సహాయం చేయడానికి తాము ఎల్లప్పుడు ముందుంటామని అన్నారు. తన మిత్రులందరి సహకారంతోనే ఈ కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయన్నారు. చలువాది రాజ్యలక్ష్మీ, భానుప్రకాష్, ఉడత పూర్ణలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి: ఎడవల్లి

<ins>కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
ప్రభుత్వం జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. రైటర్‌బస్తీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం కోసం అధికారికంగా జీవో విడుదల చేసింది కానీ కొత్తగూడెం నియోజకవర్గంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో రాజకీయ జోక్యంతో విలేఖరులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. కొంతమంది విలేఖరులకు మాత్రమే రాజకీయ జాప్యంతో జరుగుతుందని, అలా కాకుండా అందరికీ న్యాయం జరగాలని, ప్రతీ ఒక్క విలేఖరికి ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, వెలేటి వెంకటేశ్వర్లు, చంద్రగిరి సత్యనారాయణ, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, నరేష్‌లు పాల్గొన్నారు.






## నిరుద్యోగ ఎస్సీ అభ్యర్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

<ins>కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్స్ 2, 3, 4 పోటీ పరీక్షలకు ఎస్సీ యువతకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, జిల్లా నుంచి నిరుద్యోగ ఎస్సీ అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిణి అనసూర్య ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల పాటు వంద మంది ఎస్సీ అభ్యర్థుళకు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత శిక్షణ ఉంటుందని, ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని, ఫిబ్రవరి 6 నుంచి మే 5వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. బీఏ, బీఎస్సీ, బీకాం, బీటెక్, బీఎస్సీ (ఏజీ), బీ ఫార్మసీ ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన ఎస్సీ అభ్యర్థులు అర్హులని, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థికి ప్రవేశం కల్పిస్తారని చెప్పారు. మరింత సమాచారం కోసం 9494306260, 9441079188 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## కంటివెలుగుపై నేడు వీడియో కాన్ఫరెన్స్

<ins>కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>
ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి తుది సంసిద్ధతను సమీక్షించేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, వైద్యాధికారులు, 48 కంటి వెలుగు కేంద్రాల వైద్యులు, నేత్ర వైద్య నిపుణులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, ఏపీఎంలు, ఎస్ఆర్‌పీలు ఏర్పాట్లకు సంబంధించిన సమగ్ర సమాచారంతో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరురకావాలని ఆయన కోరారు.

## వీకే 7 మెయిన్ ఇంక్లైన్‌ను సందర్శించిన జీఎం

<ins>కొత్తగూడెం, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>



సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 మెయిన్ ఇంక్లైన్‌ను ఏరియా జీఎం జక్కం రమేష్ సందర్శించారు. సర్ఫేస్ ఏరియాను తనిఖీ చేసి, మైన్‌లోపలి నుంచి వస్తున్న స్క్రాప్ మెటీరియల్‌ను మంచిగా నిల్వ చేయాలని అన్నారు. మైన్స్‌లో పడి బాగుగా లేని సామాన్లను స్క్రాప్‌కి డిస్పస్ చేయాలని మైన్ మేనేజర్‌కు, మైన్ ఏజెంట్‌కు చెప్పారు. మైన్‌లోపల వస్తువులను తీసేటప్పుడు ఎవరికీ దెబ్బలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## తెలుగు ఉపాధ్యాయుడికి హరివిల్లు పురస్కారం

<ins>పాల్వంచ, జనవరి 17 - ప్రభాతవార్త:</ins>



పాల్వంచ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బానోత్ చెన్నారావుకు హరివిల్లు కవితలు పురస్కారం కొత్తగూడెం జిల్లా వేదికగా భద్రాద్రి సాహిత్య వేదిక మంగళవారం రోజున అవార్డ్ లభించింది. రోజు ఒక హరివిల్లు రాస్తూ వేయి హరివిల్లులు పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు హరివిల్లు కవిశ్వర పురస్కారం లభించింది. హరివిల్లు ప్రక్రియ సృష్టికర్త మామిడి రమేష్ దీనిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.



# అద్భుతంగా బొమ్మల కొలువు

**- మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి**

**- మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ బొమ్మలకొలువులో డి.హరిణి, జి.సునీత**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి17:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మలకొలువు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇల్లందుక్లబ్ ఆవరణం పచ్చనితోరణాలు, ఆకర్షణీయమైన రంగవళ్లులు, విద్యుత్‌దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అన్నిరకాల సహజసిద్ధమైన హరితశోభితంతో కళకళలాడేలా పల్లె అందాలను తలపించాయి. ఎడ్లబండి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ సతీమణి హరిణి, మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు జి.సునీతలు హాజరైయ్యారు. తొలుత దేవతాప్రతిమలకు జ్యోతిప్రజ్వళన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ వేడుకను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. బొమ్మలకొలువు అద్భుతంగా ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవన్నారు. మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ సభ్యులు ప్రతిసంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మలకొలువును ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నిపనులను పక్కనపెట్టి ఇల్లందు లేడీస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధాశక్తులు, భక్తిభావంతో కళాత్మకత ఉట్టిపడేలా బొమ్మలకొలువును తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ముందుతరాలవారికి బొమ్మలకొలువును, ఆచారవ్యవహారాలను పరిచయం చేయడంలో మహిళలే ముఖ్యభూమిక పోషిస్తున్నారన్నారు. మనం ఏప్రాంతంలో ఉన్నా.. ఎంత బిజీగా ఉన్నా.. మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే బాధ్యత అందరిపై ఉందని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ముందుతరాలవారికి మహిళలు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవాఅధ్యక్షురాలు జక్కం వాణి, ఇల్లందు ఏరియా సేవాఅధ్యక్షురాలు మధురవాణి, జి.సువర్ణ, లేడీస్‌క్లబ్ సభ్యులు డి.అనిత, ప్రసన్న, స్వర్ణలత, నళిని, అఫ్రోజ్, అపర్ణ, నాగలక్ష్మి, ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, ప్రాజెక్టు ఇంజినీరు వీరభద్రుడు, డాక్టర్ శేషగిరిరావు, ఏరియా అధికారులు, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## ఏజెన్సీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి

*చర్ల, ప్రభాతవార్త :*

ఏజెన్సీ 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం చర్ల మండలంలోని రాళ్లగూడెంలో యాలం నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ .. ఏజెన్సీ 1/70 చట్టం ఏర్పడి 50 ఏళ్ళు గడిచినా అడుగడుగునా 1/70 చట్టం ఉల్లంఘన సవరణ పేరుతో ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని, భారత రాజ్యాంగం అంబేద్కర్ పుణ్యమా అని ఆదివాసీ ప్రాంతాలకు 5,6 షెడ్యూల్‌లో చేర్చాలని భారత రాష్ట్రపతి డిఆర్, బాబురాజేంద్రప్రసాద్‌లు జనవరి 1950న ఆదివాసీ ప్రాంతంగా ప్రకటించినప్పటికి ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసీలు సర్వస్వం కోల్పోయి ద్వితీయ పౌరుల్లోనే జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన వచ్చిన గిరిజనేతరులు అక్రమంగా ప్రవేశించి దట్టమైన అడవులను, సారవంతమైన భూములను ఆక్రమించిన ఘనత వలస వాదులదేనని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాదాబైనమాతో తెల్లకాగితంతో గిరిజనేతరులు భూములకు ధరఖాస్తు చేస్తే 1/70 చట్టం ఎక్కడ అడ్డురాలే గిరిజనేతరుల భూములకు ఎక్కక భంగం వాటిళ్ళ లేదు ఏజెన్సీలో 30 సంవత్సరాలుగా పట్టాలు కానీ భూములకు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అని తెలిపారు. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని లేకుండా చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని. ఏజెన్సీలోకి చొరబాటుదారులు రాకుండా ఉండాలంటే వలస నిరోధక చట్టాన్ని రూపొందించాలని ఆదివాసీలు కేంద్ర, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో కోరం నాగేంద్ర, కేశవపురం సర్పంచ్ కోరం సాయిరాం, చింత వెంకటేష్, పునేం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన భద్రాద్రి బీసీ సంఘం సభ్యులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చిన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని మంగళవారం భద్రాద్రి బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు, కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, మహంకాళి సైదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, కొత్తగూడెం జిల్లాలో కర్మాగారాలలో ప్రతి నిరుద్యోగికి అవకాశాలు ఇప్పించాలని కోరినట్లు మహంకాళి రామారావు తెలిపారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- కంటివెలుగు కేంద్రాలను పరిశీలించిన అధికారులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి17:*

అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో 2వవిడత కంటివెలుగు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 19 నుంచి మణుగూరు మున్సిపాలిటీలో 2వ విడత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభంకానున్నట్లు ఆయన తెలిపారు.



మణుగూరు మున్సిపాలిటీలో ఈ నెల 19 నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు ఉచిత వైద్యశిబిరాలను జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఎంఏ.అలీం, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.మురళీకృష్ణతో కలిసి మంగళవారం పరిశీలించారు. కంటివెలుగు వైద్యపరీక్షలకు వచ్చేవారికి అన్నిసౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ సతీష్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ విజేత బూర్గంపహాడ్ బబ్బు ఎలేవన్ జట్టు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గం పహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మిత్రుని జ్ఞాపకార్ధం గా నిర్వహిస్తున్నటువంటి సెకండ్ సతీష్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బూర్గంపహాడ్ బబ్బు ఎలేవేన్ జట్టు విజేతగా నలిచింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌పి ఎలేవేన్ జట్టుపై బబ్బు ఎలేవేన్ జట్టు విజయం సాధిచింది. కార్తిక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రూ.18వేల నగదుతో పాటు విజేతగా నిలిచిన బూర్గంపహాడ్ బబ్బు ఎలెవేన్ జట్టుకు విన్నర్స్ ట్రోఫీని, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ఆర్‌పి ఎలెవేన్ జట్టుకు రూ.12వేల నగదుతోపాటు రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు రన్నర్స్ ట్రోఫీని అందజేశారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఆవుల నాగార్జురెడ్డి, పాలం దివాకర్‌రెడ్డి, బాదం గణేష్‌రెడ్డి, యారం పున్నారెడ్డి, దుగ్గు శ్రీనివాసరెడ్డి, దుగ్గు రాజశేఖర్‌రెడ్డి, ఉమ్మలరెడ్డి బాలశేఖర్‌రెడ్డి, చాగర్లమూడి జగదీష్, పేరం సంజీవరెడ్డి, పోతిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, యారం పూర్ణచందర్‌రెడ్డి, చింతా వెంకట్రామిరెడ్డి, బిజ్జం అంజిరెడ్డి, పాశం వెంకట్రామిరెడ్డి, బాదం వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆలేటి వెంకటేష్, మడకం గణేష్, జక్క కార్తిక్, బందెల సాయిపవన్, కటుకురి విక్రమ్, బొడ్డు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

*కామేపల్లి, జనవరి 17, ప్రభాతవార్త :*

కామేపల్లిలో బీజేపీ నాయకులను పోలీసులు మంగళవారం రాత్రి ముందస్తుగా అరెస్ట్ చేశరాఉ. బుధవారం ఖమ్మంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ భారీ మహాసభ జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వారిని ముందుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్, భూసంరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు, జర్పల కృష్ణ, బండారు పుల్లయ్య తదితరులు ఉన్నారు. కాగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టు చేయించడాన్ని వారు తీవ్రంగా నిరసించాఆరు. అక్రమ అరెస్టులు కేసులతో బీజేపీ ఎదుగుదలను ఎంత మాత్రం అడ్డుకోలేదని అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం తథ్యమన్నారు.

